www.prajasakti.com
ప్రజాశక్తి
ఆదివారం 3 సెప్టెంబర్ 2023
5
డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ



## 12 నుంచి ఆటల పోటీల నిర్వహణ

ప్రజాశక్తి -మామిడికుదురు( పి.గన్నవరం)

పి.గన్నవరం హైస్కూల్ క్రీడా ప్రాంగణంలో ఈ నెల 12 నుంచి 14 వరకు స్కూల్ గేమ్ ఫెడరేషన్ మండల స్థాయి ఆటల పోటీలు నిర్వహిస్తారని ఎంఇఒ కొన హెలీనా తెలిపారు. ఈ సందర్భంగా ఎంఇఒ శనివారం మాట్లాడుతూ టోర్నమెంట్ కమిటీ సెలక్షన్స్ నిర్వహణపై హైస్కూల్ నందు బుధవారం సమావేశం జరిగిందని అన్నారు. తొమ్మిది భాగాల్లో పోటీలు జరుగుతాయని ఈ పోటీల్లో విజేతలను నియోజకవర్గ పోటీలకు అర్హత సాధిస్తారని తెలిపారు. యు-14 బాలురు, బాలికలు, యు-17 బాలురు, బాలికలు మధ్య పోటీలు నిర్వహణకు హెచ్‌ఎం కన్వీనర్ గా వ్యవహరిస్తారని అన్నారు. ఈ సమావేశంలో ఎంఇఒ-2 చింతా వీరభద్ర స్వామి, మండల స్పోర్ట్స్ ఆర్గనైజర్ ఎ.వెంకటరమణలు పాల్గొన్నారు.

# అమలాపురంలో ఉద్రిక్తత

- వరుస ఘటనలతో భయాందోళనలో స్థానికులు
- మోహరించిన పోలీస్ అదనపు బలగాలు

ప్రజాశక్తి - అమలాపురం

డాక్టర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో మళ్లీ ఉద్రిక్త పరిస్థితులు చోటు చేసుకోవడం కలవరపెడుతున్నాయి. రెండు రోజుల నుంచి చోటు చేసుకుంటున్న వరుస ఘటనలతో ఎప్పుడు ఏం జరుగుతుందోనని ప్రజలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ముందు జాగ్రత్త చర్యగా అదనపు పోలీసు బలగాలను మోహరింపజేశారు.

అమలాపురం రూరల్ మండలం కామనగరువులో మంత్రి పినిపే విశ్వరూప్ తనయుడు శ్రీకాంత్‌పై తిరగబడిన యువకులను పోలీసులు అరెస్టు చేశారు. రెండు రోజుల క్రితం కామనగరువులో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక యువకులు ఆయనపై తిరగబడ్డారు. ఆయన ఫిర్యాదు మేరకు పోలీసులు ముగ్గురు యువకులను అదుపులోకి తీసుకున్నారు. రెండు రోజులుగా పోలీస్‌స్టేషన్‌లోనే ఉంచారు. రెండు రోజులైనా అరెస్ట్ చూపించలేదంటూ బాధితుల బంధువులు శుక్రవారం అర్ధరాత్రి అమలాపురం రూరల్ పోలీస్ స్టేషన్ వద్ద ఆందోళనకు దిగారు. యువకులను అక్రమంగా అరెస్టు చేశారంటూ వైసిపి నాయకుడు వాసంశెట్టి సుభాష్ పోలీసులను నిలదీశారు. అయితే నిందితులపై ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసును నమోదు చేసిన పోలీసులు శనివారం వారిని కోర్టులో హాజరు పరిచారు.



పోలీస్‌స్టేషన్ వద్ద ధర్నా చేస్తున్న గ్రామస్తులు



బందోబస్తు నిర్వహిస్తున్న పోలీసులు

### అమలాపురంలో ఒక ఇల్లు ధ్వంసం

అమలాపురం ఈదరపల్లిలో ఒక ఇల్లు బళ్ల సతీష్ ఇంటిని గుర్తుతెలియని దుండగులు శనివారం ధ్వంసం చేశారు. ఇంట్లోకి ప్రవేశించి ఫర్నిచర్ సామగ్రిని ధ్వంసం చేశారు. అమలాపురంలో శుక్రవారం జరిగిన రౌడీషీటర్ పోలిశెట్టి కిషోర్ హత్యలో సతీష్ ప్రధాన నిందితుడిగా ఉన్నారు. ఆయన ఇంటి వద్ద పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.


### పలు చోట్ల పోలీస్ పికెట్ల ఏర్పాటు

అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.. దీంతో పట్టణంలో భారీగా పోలీసులు మోహరించారు. పలుచోట్ల పోలీస్ పికెట్లు ఏర్పాటు చేశారు. అమలాపురం మండలం ఈదరపల్లిలో పోలిశెట్టి కిషోర్ హత్యపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఇదిలా ఉండగా మాజీ హోం మంత్రి నిమ్మకాయల చిన రాజప్ప ప్రధాన అనుచరుడు గంధం పళ్లంరాజుకు చెందిన అమలాపురంలోని రియల్ ఎస్టేట్ కార్యాలయానికి గుర్తు తెలియని వ్యక్తులు శుక్రవారం రాత్రి నిప్పు పెట్టారు. దీంతో కొంకాపల్లిలో ఉన్న గంధం పల్లంరాజు ఇంటి వద్ద పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. వైసిపి నేత కిషోర్ హత్యకు ప్రతి చర్యగా దుండగులు ఈ ఘటనకు పాల్పడినట్లు భావిస్తున్నారు. అమలాపురం ఎర్ర వంతెన వద్ద సప్తగిరి రెసిడెన్సీ అపార్ట్‌మెంట్‌లో గంధం పళ్ళంరాజు రియల్ ఎస్టేట్ కార్యాలయం నిర్వహిస్తున్నారు. రియల్ ఎస్టేట్ బిజినెస్‌లో కొంతమంది వ్యక్తుల మధ్య ఆధిపత్య పోరు ఉంది. ఈ నేపథ్యంలోనే యువకుడిని హత్య చేశారని భావిస్తున్నారు. ఇరు వర్గాలు కొంత మంది రౌడీ షీటర్లను పెంచి పోషిస్తున్నారు. వారే ఈ ఘటనకు పాల్పడి ఉంటారని పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. డిఐజి జి.వి.జి.అశోక్ ఆదేశాల మేరకు ఎస్‌పి ఎస్.శ్రీధర్, పశ్చిమగోదావరి జిల్లా ఎస్‌పి రవిప్రకాష్ పర్యవేక్షణలో దాదాపు 200 మంది సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారు. అదనపు పోలీసు బలగాలను రప్పిస్తున్నారు.

## ధరలు అదుపు చేయడంలో కేంద్రం విఫలం

ప్రజాశక్తి-ఐ.పోలవరం

కేంద్రంలో మోడీ ప్రభుత్వం నిరుద్యోగ సమస్యలను పరిష్కరించడంలో ధరలను అదుపు చేయడంలో ఘోరంగా విఫలమైందని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గుడే దుర్గాప్రసాద్ విమర్శించారు. పెంచిన విద్యుత్ ఛార్జీలు ఉపసంహరించుకోవాలని, నిత్యం పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలని నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించాలని కోరుతూ దేశవ్యాప్తంగా గ్రామపంచాయతీ కార్యదర్శుల ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వినతిపత్రం సమర్పించాలని సిపిఎం ఆధ్వర్యంలో పిలుపునిచ్చింది. ఈ మేరకు శనివారం జి.వేమవరం, గుత్తెనదీవి గ్రామ పంచాయతీల్లో నిరసన తెలిపి సచివాలయం కార్యదర్శులకు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గుడే దుర్గాప్రసాద్ సమర్పించారు. ఆయన మాట్లాడుతూ వైఎస్ జగన్ ఎన్నికల సందర్భంగా అధికారంలోకి రాగానే ధరలు తగ్గిస్తానని, విద్యుత్ చార్జీలు పెంచబోమని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీని గాలికి వదిలేసి 7 సార్లు విద్యుత్ చార్జీలు పెంచారని అన్నారు. విద్యుత్ ఛార్జీలు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే తగ్గించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ముమ్మిడివరపు సుబ్బారావు, లక్ష్మీ దేవి, వెంకటరావు, జె.సత్యనారాయణ, పి. వీర్రాజు, పెద్దిరాజు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



జి.వేమవరంపంచాయతీకార్యదర్శికి సిపిఎం నాయకులు వినతిపత్రం

### పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గించాలి

**అమలాపురం రూరల్** పెంచిన విద్యుత్ ఛార్జీలు ఉపసంహరించుకోవాలని, నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలని, నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించాలని కోరుతూ వ్యవసాయ కార్మిక సంఘం, సిఐటియు ఆధ్వర్యంలో శనివారం ఎ.వేమవరం, ఎ.వేమవరప్పాడు, నల్లమిల్లి, జనపల్లి పంచాయతీలలో నిరసన తెలిపారు. అనంతరం సచివాలయం కార్యదర్శులకు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని వ్యవసాయ కార్మిక సంఘం ప్రెసిడెంట్ పి. దైవవాణి తెలిపారు. ఆమె మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం నిరుద్యోగ సమస్యలను పరిష్కరించడంలో ధరలను అదుపు చేయడంలో ఘోరంగా విఫలమైందని అన్నారు. పెంచిన.విద్యుత్ ఛార్జీలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే తగ్గించాలి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పద్మావతి, సరోజిని, మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.



నల్లమిల్లి సచివాలయంలో వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

## ప్రజాసమస్యలపై పోరాడే పత్రిక 'ప్రజాశక్తి'

- 43వ వార్షికోత్సవ సంచిక ఆవిష్కరణలో మంత్రి వేణుగోపాలకృష్ణ

ప్రజాశక్తి-రామచంద్రపురం

ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడే పత్రిక ప్రజాశక్తి అని రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ అన్నారు. ప్రజాశక్తి దినపత్రిక 43వ వార్షికోత్సవ సంచికను మంత్రి వేణుగోపాలకృష్ణ రామచంద్రపురం పట్టణంలో శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తూ, వాటి పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తున్న 'ప్రజాశక్తి' పత్రికను, పాత్రికేయులను అభినందించారు. వార్తను నిర్భయంగా ప్రచురించడంలో 'ప్రజాశక్తి' పత్రిక తీరేవేరని అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా పనిచేసేది దినపత్రిక ని ఆయన గుర్తు చేశారు. ముందు ముందు మరింత ప్రజాదరణ చూరగొనాలని ఆయన అభిలషించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ గాదంశెట్టి శ్రీదేవి, వైసిపి నాయకులు శ్రీధర్, వాడ్రేవు సాయి ప్రసాద్, ప్రజాశక్తి సిబ్బంది ఎన్.పావన మూర్తి, డిఒ కొత్తపల్లి ప్రకాష్, సిహెచ్.దేవానంద్ తదితరులు పాల్గొన్నారు.



43వ వార్షికోత్సవ సంచికను ఆవిష్కరిస్తున్న మంత్రి వేణు తదితరులు

## ప్రజలకు అందుబాటులో ప్రభుత్వ సేవలు

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్య స్థాపన దిశగా రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ సేవలు ప్రజలకు చేరువ చేయాలనే సదుద్దేశంతో గ్రామ సచివాలయ వ్యవస్థను వాలంటీర్ల వ్యవస్థను తీసుకుని రావడంతో పాటు ఆ సేవలు ప్రజలకు అందుబాటులోకి వచ్చేందుకు సచివాలయ, రైతు భరోసా, వెల్నెస్ సెంటర్ల అందుబాటులోకి వస్తున్నాయని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ పేర్కొన్నారు.

శనివారం మండల పరిధిలోని కామనగరువు 1 లో నూతనంగా, వ్యవసాయ శాఖ గ్రామపంచాయతీ సంయుక్తంగా సమకూర్చిన రూ.26.80 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన రైతు భరోసా కేంద్ర భవనాన్ని ఆయన ప్రారంభించారు. అదేవిధంగా ఆరోగ్య శాఖ గ్రామ పంచాయతీలు సంయు క్తంగా సమకూర్చిన రూ. 26 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన వైఎస్ఆర్ వెల్నెస్ సెంటర్ భవనాన్ని ఆయన ప్రారంభించారు. వైఎస్ఆర్ వర్ధంతిని పురస్కరించుకుని వైఎస్ఆఆ్ విగ్రహానికి మంత్రి విశ్వరూప్ తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పందిరి శ్రీహరి, మండల పరిషత్ అధ్యక్షురాలు కుడిపుడి భాగ్యలక్ష్మి, స్థానిక మార్కెట్ కమిటీ చైర్మన్ దంగేటి డోలామణి, ఎంపిటిసిసభ్యురాలు గంగాభవాని, పురపాలక సంఘ ఛైర్‌పర్సన్ రెడ్డి సత్య నాగేంద్ర మణి, సర్పంచ్ నక్క అరుణ్ కుమారి చంద్రశేఖర్, చెల్లుబోయిన శ్రీనివాసరావు, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

### ఎన్‌యు డిస్టెన్స్ ఎడ్యుకేషన్ గడువు పెంపు

ప్రజాశక్తి-రామచంద్రపురం

మోడరన్ దూరవిద్యా కేంద్రం ద్వారా నిర్వహిస్తున్న ఆచార్య నాగార్జున యూనివర్సిటీ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ అడ్మిషన్స్ గడువును సెప్టెంబర్ 25 వరకు పొడిగించినట్లు మోడరన్ విద్యాసంస్థల అధినేత లయన్ జివి.రావు తెలియజేశారు. ఈ సందర్భంగా శనివారం రావు మాట్లాడుతూ తమ మోడరన్ డిస్టెన్స్ సెంటర్ ద్వారా బిఎ., బికామ్, బిఎస్‌సి, ఎంఎ, ఎంకామ్, ఎంఎస్‌సి కోర్సులకు అర్హత,ఆసక్తి ఉన్నవారు అప్లై చేసుకొనవచ్చని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు మోడరన్ డిస్టెన్స్ సెంటర్ కి వచ్చి వివరాలు పొందవచ్చని మరిన్ని వివరాలకు 08857-242489,9293164798 నెంబర్స్ తెలుసుకో వచ్చని ఆయన వివరించారు

### నానీని పరామర్శించిన ఎంపిపి

ప్రజాశక్తి - అంబాజీపేట

విధి నిర్వహణలో ఇనుపరాడ్డు శరీరంలో దిగి ఆపరేషన్ చేయించుకున్న చిరుతపూడికి చెందిన తాపీ మేస్త్రి దారపురెడ్డి వెంకటేశ్వర్లు (నాని)ని శనివారం అంబాజీపేట ఎంపిపి దొమ్మేటి వెంకటేశ్వరరావు పరామర్శించి ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట వైస్ ఎంపిపి నేతల నాగరాజు, ఎఎంసి వైస్ ఛైర్మన్ నాగవరపు నాగరాజు, గ్రామ శాఖ వైసిపి అధ్యక్షులు గుత్తుల వెంకటేశ్వరరావు, సచివాలయ కన్వీనర్ వారా చిట్టిబాబు, కోమలి సురేంద్ర, తదితరులు పరామర్శించారు.

### కార్టూ'నిజం'




# వైఎస్ఆర్‌కు ఘన నివాళి



అమలాపురంలో వైఎస్ఆర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మంత్రి విశ్వరూప్

**జిల్లాలోని దివంగత మాజీ సిఎం వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతిని శనివారం వైసిపి శ్రేణులు నిర్వహించారు. ఈసందర్భంగా వైఎస్ఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులుఅర్పించారు.**

ప్రజాశక్తి-యంత్రాంగం

**అమలాపురం** సంక్షేమం,అభివృద్ధి రెండు కళ్ళు గా రాష్ట్రానికి దిశ, దశ చూపిన మహా నాయకుడు వైఎస్ఆర్ అని మంత్రి పినిపే విశ్వరూప్ అన్నారు. వైఎస్ఆర్ వర్ధంతి సందర్భంగా శనివారం మంత్రి అమలాపురం హై స్కూల్ సెంటర్ లో ఉన్న రాజశేఖర రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. **రామచంద్రపురం** ప్రజల కోసం పుట్టిన నాయకుడు వైఎస్ఆర్ అని రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ అన్నారు. వైఎస్ఆర్ వర్ధంతి సందర్భంగా రామచంద్రపురం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఎదురుగా గల వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ద్రాక్షారామలో, కె.గంగవరం మండల కేంద్రంలోనూ, ఎర్రపోతవరం గ్రామంలో గల వైఎస్ఆర్ విగ్రహాలకు మంత్రి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గాదంశెట్టి శ్రీదేవి, వైసిపి నాయకులు శ్రీధర్, వాడ్రేవు సాయిప్రసాద్, మంత్రి తనయుడు నరేన్, పార్టీ శ్రేణులు తదితరలు పాల్గొన్నారు. వైఎస్ఆర్ వర్ధంతిని రాజ్యసభ ఎంపి పిల్లి సుభాష్ చంద్రబోస్ కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.కార్యక్రమంలో ఆయన తనయుడు పిల్లి సూర్యప్రకాష్, మున్సిపల్ వైస్ చైర్మన్ కొలమూరు శివాజీ, వైసిపి నాయకులు శీలం గంగరాజు, పోలినాటి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. **ఆత్రేయపురం** వైఎస్ఆర్ వర్ధంతిని శనివారం మండలంలోని గ్రామాలలో నిర్వహించారు ఈ సందర్భంగా వైసిపి నాయకులు, కార్యకర్తలు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. **మండపేట** మండలంలోని మెర్నిపాడు గ్రామంలో వైఎస్ఆర్ వర్ధంతిని గ్రామ సర్పంచ్ గారపాటి సౌజన్య అశోక్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా వైఎస్ఆర్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు సమర్పించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు ముత్యాల రామారావు, పంపన బులియ్య ,చల్లా మోహన్, గ్రామ పెద్దలు, కార్యకర్తలు పాల్గొన్నారు. **కాట్రేనికోన** వైఎస్ఆర్ వర్ధంతిని శనివారం మండలంలోని ఆయా గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాట్రేనికోన ఉప్పు కాలువు వంతన వద్ద ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి జెడ్‌పిటిపి సభ్యుడు నేల కిషోర్ కుమార్, ఎంపిపి పాలెపు లక్ష్మీ ధర్మారావు, మండల కన్వీనర్ నల్లా నర్సింహమూర్తి, ఏడిద చక్రపాణిరావు పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమాలలో సర్పంచులు, సొసైటీ చైర్మన్లు, ఎంపిటిసి సభ్యులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. **కపిలేశ్వరపురం** మండలంలోని పలు గ్రామాల్లో వైఎస్ఆర్ వర్ధంతిని నిర్వహించారు. అంగర గ్రామంలో సర్పంచ్ వాసా కోటేశ్వర రావు ఆధ్వర్యంలో వైసిపి నాయకులు వైఎస్ఆర్ విగ్రహానికి వైసిపి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. **మామిడికుదురు** వైఎస్ఆర్ వర్ధంతి సందర్భంగా మండల కాంగ్రెస్ నాయకులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గెడ్డం వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి అప్పన శ్రీరామకష్ణ, సమన్వయ కమిటీ సభ్యులు వాకపల్లి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



రామచంద్రపురంలో మాట్లాడుతున్న మంత్రి వేణుగోపాలకృష్ణ



పాల్గొన్న విద్యార్థులు

### 'శ్రీ చైతన్య'లో రెడ్ కలర్ డే

ప్రజాశక్తి-మండపేట

మండలంలోని తాపేశ్వరం శ్రీ చైతన్య స్కూల్లో రెడ్ కలర్ డే శనివారం నిర్వహించినట్లు స్కూల్ ప్రిన్సిపల్ లక్ష్మీనారాయణ తెలిపారు. విద్యార్థులకు రంగులపై అవగాహన కల్పించడంలో భాగంగానే ఇటువంటి వినూత్న కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ప్రిన్సిపల్ అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు ఎరుపు రంగు దుస్తులు ధరించి ఆకట్టుకున్నారు. రెడ్ కలర్ లో ఉన్న వస్తువులను ప్రదర్శనలో ఉంచి వాటి పేర్లు విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ఉమ, వైస్ ప్రిన్సిపల్ రాము, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### యాత్రికులతో కిటకిటలాడిన 'వాడపల్లి'

ప్రజాశక్తి-ఆత్రేయపురం

వాడపల్లి వెంకటేశ్వరస్వామి ఆలయం శనివారం యాత్రికులతో కిటకిటలాడింది. వేకువజామునే స్వామివారికి సుప్రభాత సేవ అనంతరం యాత్రికులకు దర్శనాలు కల్పించారు శ్రావణమాసం కావడంతో తెలుగు రాష్ట్రాల నుండే కాకుండా ఇతర రాష్ట్రాలను కూడా యాత్రికులు వేల సంఖ్యలో రావడంతో ఒకానొక దశలో ఆలయ ప్రాంగణంతో పాటు ఆలయ మాడవీధులు ప్రదక్షిణ చేసే యాత్రికులతో నిండిపోయాయి. ఆలయ ఛైర్మన్ రుద్రరాజు రమేష్ రాజు, ఇఒ ఎం.సత్యనారాయణ రాజులు ఏర్పాట్లను పూర్తి చేసి పర్యవేక్షించారు అయినప్పటికీ యాత్రికులు ఒకంత ఇబ్బందులకు గురయ్యారు. వివిధ దర్శనాల ద్వారా రూ.24 లక్షల 52వేల 534 ఆదాయం సమకూరింది.

### బాలబాలాజీ ఆదాయం రూ.2.46 లక్షలు

ప్రజాశక్తి -మామిడికుదురు

అప్పనపల్లి, బాల బాలాజీ స్వామి దేవస్థానం నందు శనివారం లడ్డు, ప్రసాదం విక్రయం, దర్శనము టిక్కెట్లు విక్రయం ద్వారా రూ.1,92,020 మరియు నిత్యాన్నదాన ట్రస్ట్ నకు రూ.54,774 మొత్తం రూ.2,46,794 ఆదాయం వచ్చిందని సహాయ కమిషనర్ జి.మాధవి తెలిపారు. స్వామి వారిని 3,582 మంది దర్శించుకోగా 2,861మంది అన్నప్రసాదం స్వీకరించారన్నారు. ఆలయ ఛైర్మన్ శ్రీ చిట్టూరి రామకష్ణ, ధర్మకర్తల మండలి సభ్యులు భక్తులకు కావలసిన ఏర్పాట్లు పర్యవేక్షించారని తెలిపారు.

## ఘనంగా పవన్ కల్యాణ్ పుట్టినరోజు వేడుకలు

**జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలను ఆపార్టీ నాయకులు, అభిమానులు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పలుచోట్ల సేవాకార్యక్రమాలు నిర్వహించారు.**

ప్రజాశక్తి-యంత్రాంగం

**అమలాపురం** జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా అమలాపురం నాయకులు డియంఆర్.శేఖర్ ఆధ్వర్యంలో రాజమహేంద్రవరం జియస్‌యల్ హాస్పిటల్స్ సౌజన్యంతో 3 రోజుల పాటు కొనసాగిన మల్టీ స్పెషాలిటీ ఉచిత మెగా వైద్య శిబిరం ప్రజల నుండి మంచి స్పందన లభించింది. ఈ 3రోజుల్లో 3 వేల మందికి పైగా ఈ వైద్య సేవలను వినియోగించుకున్నారు. స్వర్గీయ నల్లా ఇంద్రాణి మెమోరియల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు నల్లా శ్రీధర్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో ఇంత పెద్ద సేవా కార్యక్రమానికి పునుకున్నామన్నారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఛైర్మన్ యాళ్ళ నాగ సతీష్, ఇసుకపట్ల రఘుబాబు, కంచిపల్లి అబ్బులు, యేడిద శ్రీను, లింగోలు పండు, ఆర్‌డియస్.ప్రసాద్, ఆకుల సూర్యనారాయణ మూర్తి, పడాల నానాజీ, నాగ మానస, బట్టు పండు, తదితరులు పాల్గొన్నారు. **ఉప్పలగుప్తం** జనసేన పార్టీ ఆధ్వర్యంలో మండలంలోని ఆయా గ్రామాల్లో పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలను నిర్వహించారు. ఉప్పలగుప్తంలో జనసేన పార్టీ నాయకుడు ఆకుల సూర్యనారాయణమూర్తి సమకూర్చిన రూ.10వేలును కరోనాతో మతి చెందిన బసవా ప్రభాకర్ కుటుంబానికి జనసేన పార్టీ నాయకుడు డి ఎం ఆర్ శేఖర్ చేతులమీదుగా అందజేశారు. గొల్లవిల్లి ఎంపిపి పాఠశాల్లో ఆ గ్రామ జనసైనికులు సమకూర్చిన పుస్తకాలు,పెన్నులను విద్యార్థులకు అందజేశారు. చల్లపల్లిలో పులిహార ప్యాకెట్లను పంపిణీ చేశారు. కార్యక్రమాలలో మాజీ మున్సిపల్ ఛైర్మన్ యాళ్ల నాగ సతీష్ ఆ పార్టీ నాయకులు ఇసుకపట్ల రఘుబాబు, అయితాబత్తుల ఉమామహేశ్వరరావు,ఉండ్రు భగవాన్ దాస్,ఏడిద శీను తదితరులు పాల్గొన్నారు. **రామచంద్రపురం** జనసేనా అధినేత పవన్‌కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా రామచంద్రపురం నియోజకవర్గం లోనీ పామర్రు గ్రామము లో మెగా రక్తదాన శిబిరాని ఏర్పాటు చేశారు. తలసేమియా పిల్లలు కు రోటరీ క్లబ్ వారికి 70 యూనిట్స్ ను వారికి డొనేట్ చేశారు ఈ కార్యక్రమంలో నియోజక వర్గ ఇంఛార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, మండల అధ్యక్షులు చిర్ర రాజ్ కుమార్, మండల యువ నాయకుడు దేవరపల్లి నాగ చక్రధర్, అరిసెట్టి అయ్యప్ప, ఎలుగుబంటి దుర్గారావు తదితరులు పాల్గొన్నారు. **మండపేట**పట్టణంలో జనసేనపార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు శనివారం నిర్వహించారు. మండపేట నియోజకవర్గ జనసేనపార్టీ ఇంచార్జ్ వేగుళ్ళ లీలాకృష్ణ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమంలో జనసేన నాయకులు పాల్గొన్నారు.



ఉప్పలగుప్తంలో సాయం అందిస్తున్న శేఖర్, సూర్యనారాయణమూర్తి

## ఘనంగా కోకోనట్ డే వేడుకలు

ప్రజాశక్తి-అమలాపురం

కోకో నట్ డే సందర్భంగా స్థానిక ఆదిత్య స్కూల్, కామనగరువు నందు విద్యార్థులు వివిధ కార్యక్రమాల ద్వారా కొబ్బరి ఆవశ్యకత ను తెలియచేసే విధంగా కొబ్బరితో చేసిన వివిధ రకాల పిండివంటలు, పసందైన కూరలు, కొబ్బరి పీచు, ఆకులతో తయారు చేసిన వివిధరకాల గృహోపకరణ వస్తువులు తయారుచేసి ప్రదర్శన కార్యక్రమాలు నిర్వహించారు. ఆక్సిజన్ సంస్థ ద్వారా నిర్వహించిన కొబ్బరితో తయారైన వివిధ వస్తువుల ప్రదర్శనకు విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ రామప్రసాద్ మాట్లాడుతూ కొబ్బరికి, కోనసీమ వాసుల జీవితాలతో విడదీయరాని సంబంధం ఉన్నదని, మానవ శరీరానికి కొబ్బరి కాయను ప్రతీకగా చెబుతారని, పీచుని అహంకారానికి, లోపల ఉన్న కొబ్బరి, మనసుకు నీటిని నిర్మలత్వానికీ సంకేతంగా చెబుతారని, కొబ్బరికి ఉన్న మూడు కళ్లు సూక్ష్మ, స్థూల శరీరానికి ప్రతీకగా చెబుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు ను ఛైర్మన్ శేషారెడ్డి, శృతిరెడ్డి, కాలేజ్ ప్రిన్సిపల్ చలపతిరావు అభినందించారు.



కొబ్బరితో చేసిన వస్తువులను తిలకిస్తున్న విద్యార్థినులు

## మండపేటలో పర్యటించిన స్వచ్ఛ సర్వేక్షణ్ బృందాలు

ప్రజాశక్తి-మండపేట

క్షేత్ర స్థాయిలో పారిశుధ్య నిర్వహణపై ప్రజల నుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకునేందుకు స్వచ్ఛ సర్వేక్షణ్ బృందాలు శనివారం మండపేటలో పర్యటించాయి. ఈ సందర్భంగా 4 సభ్యుల బృందం పట్టణంలోని 5 వార్డుల్లో పర్యటించి ప్రజల నుంచి వివరాలు సేకరించింది. పారిశుధ్య సిబ్బంది వస్తున్నారా లేదా, డ్రైన్లు శుభ్రం చేస్తున్నారా లేదా అనే విషయాలపై వివరాలు సేకరిస్తున్నారు. వివిధ విభాగాల్లో పరిశీలన చేసి ఆన్లైన్ ద్వారా నమోదు చేయనున్నారు. మరో రెండు రోజులు పర్యటించి మరిన్ని వివరాలు సేకరిస్తామని బృందం సభ్యులు తెలిపారు. దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛసర్వేక్షణ్ ర్యాంకులు ప్రకటించనుంది.



వివరాలుసేకరిస్తున్న సర్వేక్షణ్ బృందం

# నేరాలు ఘోరాలు

## సారా తరలిస్తున్న వ్యక్తి అరెస్టు

ప్రజాశక్తి - ఆత్రేయపురం

మండలంలోని రాజవరం గ్రామానికి చెందిన కె.గంగరాజు సారాను తరలిస్తుండగా శనివారం కొత్తపేట ఎస్ఈబీ సీఐ మద్దాల శ్రీనివాస్ అదుపులో తీసుకున్నారు. అతని నుంచి 10 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరచగా న్యాయమూర్తి రిమాండ్ విధించినట్లు ఆయన తెలిపారు.

## పశువుల స్వాధీనం : కేసు నమోదు

ప్రజాశక్తి - పిఠాపురం

పార్వతీపురం నుంచి సామర్లకోటకు అక్రమంగా తరలిస్తున్న గోవులను పిఠాపురం పోలీసులు పట్టుకున్నారు. సిఐ వైఆర్కె శ్రీనివాస్ తెలిపిన వివరాలు ప్రకారం... మండలంలోని ఎఫ్.కె పాలెం గ్రామంలో శుక్రవారం అర్ధరాత్రి గోవుల అక్రమ రవాణా చేస్తున్న 3 మహీంద్రా బొలెరో పికప్ ఆటోలను రూరల్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ వాహనాల్లో 20 ఎద్దులు,17 ఆవు దూడలు ఉన్నాయి. ఈ సందర్భంగా ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసి ఆటోలను సీజ్ చేసి కేసు నమోదు చేశారు. గోవులను సంరక్షణ నిమిత్తం వరంఖ్యపేటలోని గోశాలకు తరలించడం జరిగిందని ఆయన తెలిపారు.


కారు ఢీకొట్టిన ప్రమాదంలో మృతి చెందిన గొర్రెల దృశ్యం

## 35 గొర్రెలను ఢీకొన్న కారు

ప్రజాశక్తి - గోపాలపురం

అతివేగంగా వస్తున్న కారు గొర్రెలను ఢీకొట్టిన సంఘటనలో 20 గుర్రెలు మృతిచెందగా 15 గొర్రెలు కాళ్లు విరిగిపోయి కొనప్రాణాలతో కొట్టుమిట్టులాడుతున్నాయి. ఈ సంఘటనకు సంబంధించి గొర్రెల కాపరి (యజమాని )గంధం శ్రీనువాస్ తెలిపిన ప్రకారం గోపాలపురం శివారు టొబాకో బోర్డు సమీపంలో శనివారం సాయంత్రం ఆరు గంటల ప్రాంతంలో గొర్రెలు నేషనల్ హైవేపై వస్తుండగా దేవరపల్లి వైపు నుంచి గోపాలపురం వైపు అతి వేగంగా వస్తున్న ఇన్నోవా ఏపీ 37 డిఆర్ 4545 నెంబర్ గల కారు ఢీ కొట్టింది. ఈ ఘటనలో సుమారు 20 గొర్రెలు మృతి చెందగా సుమారు 15 గొర్రెలు కాళ్లు విరిగి కొనప్రాణంతో ఉన్నట్లు తెలిపారు. వాటి విలువ సుమారు 5 లక్షలకు పైగా ఉంటాయని యజమాని తెలిపారు. కారు ఆపకుండా దురుసుగా అతివేగంగా వెళ్ళిపోయాడు. కారు బీమోలు రోడ్డు గల ఇటుకుల బట్టి వద్ద నిలుపుదల చేసి డ్రైవర్ పారిపోయినట్లు పలువురు తెలిపారు.

## వర్షం పడితే రహదారి బంద్

ప్రజాశక్తి - పెద్దాపురం

వర్షం పడితే స్థానిక ఒక్క లంక వారి వీధి – ప్లీడర్ల వీధి సెంటర్ నుంచి మహారాణి సత్రం వీధి రహదారి ప్రారంభంలో వర్షం నీరు ప్రవహించే దారి లేక మోకాళ్ల లోతు నీరు నిలిచిపోతుంది. అనేక సంవత్సరాలుగా ఈ పరిస్థితి నెలకొంటున్నా మున్సిపల్ అధికారులు స్పందించడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. ఈ రహదారి పరిసరాల్లో డ్రైనేజీలు ఆక్రమణ లకు గురికావడం, పూడుకుపోవడంతో ఈ పరిస్థితి నెలకొంది. పెద్దాపురం పట్టణంలోని కొన్ని ప్రాంతాల్లో కురిసిన వర్షం నీరు ఈ రహ దారి మీదుగానే ప్రవహిస్తోంది. ఈ వర్షం నీటి ప్రవాహాన్ని దృష్టిలో పెట్టుకుని రహదారికి ఇరు వైపులా గతంలో పెద్ద డ్రైన్లు నిర్మించారు. ఈ డ్రైన్లు క్రమేపీ ఆక్రమణలకు గురవుతున్నాయి. మరోపక్క పూడుకుపోయిన డ్రైన్ల లో ఎప్పటికప్పుడు పూడిక తీయకపోవడంతో ఈ పరిస్థితి నెలకొంటోందని ప్రజలు విమర్శి స్తున్నారు. ఈ నీరు నిలిచిపోవడంతో మెయిన్ రోడ్డు నుంచి సత్రం వీధి మీదుగా కొత్తపేట, నాగమ్మపేట తదితర ప్రాంతాలకు వెళ్లే ప్రజలు, వాహనదారులు ఎన్నో అవస్థలు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి ఈ సమస్యను పరిష్కరించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## జనసేనలో బిక్కిన రాజశేఖర్ చేరిక

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

సామర్లకోటకు చెందిన తెలుగు యువత జిల్లా నాయకుడు బిక్కిన రాజశేఖర్ జనసేనపార్టీ తీర్థం పుచ్చుకున్నారు. జనసేన పెద్దాపురం నియోజకవర్గం పార్టీ ఇన్‌చార్జి తుమ్మల రామస్వామి (బాబు) ఆధ్వర్యంలో మంగళగిరిలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాల యంలో శుక్రవారం రాత్రి పార్టీ అగ్రనాయకుడు నాదెండ్ల మనోహర్ సమక్షంలో జనసేనలో చేరారు. బిక్కిన రాజశేఖర్‌కు నాదేండ్ల మనోహర్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బిక్కిన రాజశేఖర్ ప్రముఖ పారిశ్రామికవేత్త, భీమేశ్వరా లయం వద్ద పోటీగా అన్నదాన ట్రస్టు నిర్వహి స్తున్న మాజీ ట్రస్టుబోర్డు సభ్యులు బిక్కిన సాయి కుమారుడు. బిక్కిన తోపాటు సామర్ల కోటకు చెందిన పోలినాటి గౌతమ్ అభిషేక్, చిన్నా, అమలకంటి బాబు, తోపాటు పి వేమ వరం గ్రామానికి చెందిన తుమ్మలపల్లి సృజన బాబు తదితరులు న్నట్లు తుమ్మలబాబు తెలిపారు.



## హాస్టల్‌కు దోమల మెస్ ఏర్పాటు

ప్రజాశక్తి -కరప

మండలంలోని కరపలో సాంఘిక సంక్షేమ వసతి గృహంలో గల కిటికీలకు దోమల నివారణ మిషన్ ఏర్పాటు చేశారు. విద్యార్థులు దోమ కాటుతో ఇబ్బంది పడుతున్న కారణంగా జనసేన పార్టీ కార్యకర్తలు తదేకం ఫౌండేషన్ సాయంతో శనివారం పంతం సందీప్ ద్వారా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భోగి రెడ్డి కొండలరావు, భోగిరెడ్డి గంగాధర్, బండారు మురళి, సుందర సత్తిబాబు సైనవరపు, భవాని శంకర్, యాళ్ల పండు, కాకినాడ రూరల్ స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# పోరాటాల హోరు... నిరసనల జోరు

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

**గోదారి గలగలలు**

ప్రజా సమస్యలపై వామపక్ష పార్టీల పోరాటాలు ఈ వారంలో హోరెత్తాయి. ఆ పార్టీ ఆధ్వర్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై 'సిపిఎం సమరభేరి' పిలుపు ఇచ్చిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా ప్రజా సమస్యలపై నిర్వహిస్తున్న ఆందోళనలు, సంతకాల సేకరణ కార్యక్రమాలలో ప్రజలు స్వచ్ఛంధంగా పాల్గొని తమ మద్దతు తెలుపుతున్నారు. బిజెపి అనుసరిస్తున్న విధానాలను అత్యంత వేగంగా రాష్ట్రంలో అమలు చేస్తున్న వైసిపి ప్రభుత్వానికి సైతం రాబోయే రోజులలో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదనే అభిప్రాయం ప్రజల్లో వ్యక్తమవుతోంది. 2014 ఎన్నికల ముందు ఇచ్చిన అనేక హామీలను మోడీ ప్రభుత్వం బుట్టదాఖలు చేసిన విషయం విధితమే. రాష్ట్ర ప్రయోజనాలను సైతం పక్కన పెట్టిన గత తెలుగుదేశం ప్రభుత్వానికి పట్టిన గతే ఈ ప్రభుత్వానికి తప్పదనే హెచ్చరికలు విన్పిస్తున్నాయి. మరోవైపు రిజిస్ట్రేషన్ శాఖలో ప్రకంపనలు మొద లయ్యాయి. దస్తావేజు లేఖర్లు చేపట్టిన పెన్‌డౌన్ కార్యక్రమం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా విజయవంతమైంది. డిజిటల్ విధానం పేరుతో ప్రభుత్వం అనుసరిం చబోయే నూతన విధా నంతో ప్రజల ఆస్తులకు సైతం రక్షణ ప్రశ్నార్ధకంగా మారనుం దని తెలుస్తోంది. దీంతో గడిచిన వారం రోజులలో రిజిస్ట్రేష న్‌లపై తీవ్ర ప్రభావం కన్పించింది. ప్రభుత్వం ఇప్పటికైనా పునరా లోచిం చి పాత విధానాన్నే అమలు చేయాలనే డిమాండ్ వ్యక్తమ వుతోం ది. రాష్ట్ర ప్రభుత్వం మేరకు స్పందిస్తుందో వేచి చూడాల్సి ఉంది.

ఓ వైపు పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరలు, పన్నుల భారాలతో సామాన్య, దిగువ మధ్య తరగతి ప్రజల జీవన ప్రమాణాలు నానాటికి క్షీణిస్తున్నాయి. ఈ పరిస్థితులలో వామపక్ష పార్టీలు మాత్రమే ప్రజలకు అండగా నిలబడి ప్రజా సమస్యలపై ఆందోళనలు, నిరసన కార్యక్రమాలు చేపడుతున్నాయి. కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వాలను నిలదీస్తున్నాయి. అయితే రాష్ట్రంలోని తెలుగు దేశం, వైసిపి పార్టీ శ్రేణులు పూర్తిగా ప్రజా సమస్యలను విస్మరించాయి. బిజెపి ప్రభుత్వాన్ని ఎక్కడా నిలదీసే పరిస్థితులు కన్పించడంలేదు. మరోవైపు రాబోయే ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా సమీకరణలు ప్రధాన పార్టీలు కసరత్తు ప్రారంభించాయి. తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చంద్రబాబు ఎన్నికల సమరానికి సిద్ధం కావాలని తాజాగా కాకినాడ సమావేశంలో పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మరో వైపు యువగళం పేరుతో ఆ పార్టీ యువనేత లోకేష్ చేపట్టిన పాదయాత్ర ఉమ్మడి జిల్లాలోకి ప్రవేశించింది. నల్లజర్లలోకి ప్రవేశించిన యువగళం కార్యక్రమంలో వివిధ వర్గాల ప్రజలు తమ సమస్యలను ఏకరవుపెట్టారు. ఆ సమస్యలన్నింటినీ తాము అధికారంలోకి రాగానే పరిష్కరిస్తామంటూ యువతనే చెప్పి యాత్రను కొనసాగించారు. మరోవైపు వైసిపి ప్రజా ప్రతినిధులు తమ స్థానాలను నిలబెట్టుకోవటం కోసం పాట్లు పడుతున్నారు. ఈ నేపథ్యంలోనే అక్కడక్కడా అసంతృప్తులు, ఒకొరిపై ఒకరు విమర్శలు, ప్రతివిమర్శలు ఒక్కొటిగా వెలుగులోకి వస్తున్నాయి. ఈ రెండు పార్టీలు విధానపరమైన అంశాలపై స్పష్టత ఇవ్వకుంటే రాబోయే ఎన్నికల్లో మూల్యం చెల్లించుకోక తప్పదు.

జిల్లా ప్రజలను సీజనల్ వ్యాధులు చుట్టుముట్టడంతో ఆనారోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు. గత నెలలో కళ్ల కలకలతో అత్యధిక మంది అస్వస్థతకు గురౌన విషయం విధితమే. తాజాగా జ్వర పీడితుల సంఖ్య క్రమ క్రమంగా పెరగటంతో ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రులలో ఓపీల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. ప్రభుత్వ ఆస్పత్రులలో వైద్య సౌకర్యాలు నేతి బీర చందంగా మారాయి. బ్లడ్ టెస్ట్‌లు మొదలు కొని వివిధ రకాల పరీక్షలు, మందులు ప్రభుత్వ ఆస్పత్రులలో లభించడం లేదు. అత్యధిక మందిని జిల్లాలో ప్రధాన ఆస్పత్రు లైన రాజమహేంద్రవరం, కాకినాడకు రిఫర్ చేస్తున్నారు. దీంతో రోగులు వెనకడుగు వేస్తున్నారు. తప్పని సరి పరిస్థితులలో తమ గ్రామాల్లోనే ఆర్ఎంపిలు, ఇతర ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయిస్తున్నారు. ప్రభుత్వ ఆస్పత్రులలో వైద్య సౌకర్యాలు కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ వైద్యరంగాన్ని బలోపేతం చేయాలని ప్రజలు కోరుతున్నారు.

**గుర్తింపు సంఘం ఎన్నికల కోసం పోరుబాట**

తూర్పుగోదావరి జిల్లాలో విశాల కార్మిక ఐక్య పోరాటాల చరిత్ర కలిగిన ఎపి పేపరు మిల్లు కార్మికులు మరోసారి పోరుబాట పట్టారు. తమ సమస్యల పరిష్కారం కోసం, హక్కుల సాధన కోసం గతంలో దశలవారీ ఉద్యమాలు నిర్వహించిన విషయం విధితమే. తాజాగా గుర్తింపు సంఘం ఎన్నికల కోసం ఆందోళనలు చేపట్టారు. గత కొంత కాలంగా ఈ ఎన్నికలకు సాంకేతిక కారణాలు అడ్డుగోడలుగా నిలిచిన విషయం విధితమే. తాజా పరస్థితులు అనుకూలంగా ఉన్నప్పటికీ కార్మికశాఖ, జిల్లా అధికార యంత్రాంగం చొరవ లోపించింది. దీంతో ఆగ్రహించిన కార్మిక సంఘాలు పోరాట మార్గాన్ని ఎంచుకున్నాయి. తక్షణమే ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నాయి.

## ప్రజలకు పరిశుభ్రమైన నీళ్లు ఇవ్వండి: టికె

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం


మార్కెండేయ స్వామి ఘాట్‌ను శుభ్రం చేస్తున్న సభ్యులు

రాజమహేంద్రవరం ప్రజలకు రక్షిత మంచినీళ్ళు. స్నానానికి పరిశుభ్రమైన నీళ్ళు ఇవ్వాలని గోదావరి పరి రక్షణ సమితి అధ్యక్షుడు టీకే విశ్వేశ్వర రెడ్డి డిమాండ్ చేశారు. వైఎస్ఆర్ వర్ధంతి సందర్భంగా శనివారం స్థానిక మార్కండేయ స్వామి రేవులో ఆయన సమితి సభ్యులతో కలిసి గోదావరి లో పేరుకు పోయిన చెత్తా చెదారాలను తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడేళ్ల క్రితం వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి సందర్భంగా గోదావరి పరిరక్షణ సమితిని ప్రారంభించామని చెప్పారు. దీని ద్వారా అనునిత్యం గోదావరి రేవులను శుభ్ర పరుస్తూ, పారిశుధ్యంపై చైతన్యం కలిగిస్తున్నట్లు చెప్పారు. తాగడానికి మంచి నీరు, స్నానం చేసేందుకు శుభ్రమైన నీళ్ళు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ తాను 46 రోజుల పాటు రిలే నిరాహారదీక్షలు చేసిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. విజయ రామ రాజు మున్సిపల్ కమిషనర్ గా ఉన్నపుడు గోదావరిలో చెత్త తొలగింపునకు ఓఎన్జీసీ సహకారంతో రూ 50 లక్షల ఖర్చు పెట్టి మిషన్ కొనుగోలు చేశారని, కొన్ని రోజులు ట్రైల్ రన్ నిర్వహించారని నెల తర్వాత ఆ మిషన్ కనిపించలేదని ఆరోపించారు. ఆ మిషన్, డబ్బు ఏమైపోయిందో తెలియలేదన్నారు. గోదావరి ప్రక్షాళన కోసం 'నమో నమామి' పథకం కింద ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ రూ.54 కోట్లు మంజూరు చేశారని, అదే క్రమంలో తాము చేపట్టిన గోదావరి పరిరక్షణ ఉద్యమం ఫలితంగా సీఎం జగన్ సానుకూలంగా స్పందించి రూ 34 కోట్లు మ్యాచింగ్ గ్రాంట్ కింద విడుదల చేశారని, ఈ నిధులన్నీ ఏమయ్యాయని విశ్వేశ్వర రెడ్డి ప్రశ్నించారు. రాజమండ్రి పేపరు మిల్లు నుంచి 70 ఎంఎల్‌డి రసాయన వ్యర్థ జలాలు గోదావరిలో కలుస్తుండగా, కార్పొరేషన్ పరిధిలోని నల్లా చానళ్ల నుంచి 60 ఎం ఎల్ డి మురుగు నీరు గోదావరిలో కలుస్తోందని విచారం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వీరభద్ర రావు, అప్పారావు, కల్లి అప్పలరెడ్డి, సుబ్బరాజు, కొంచాడ ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## 8న చలో తిరుపతిని జయప్రదం చేయండి

### సిపిఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం


సమావేశంలో మాట్లాడుతున్న మధు

రాష్ట్రాన్ని రక్షించండి - దేశాన్ని కాపాడండి నినాదంతో ఈ నెల 8వ తేదీన తిరుపతిలో నిర్వహిస్తున్న బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు పిలుపునిచ్చారు. స్థానిక సిపిఐ కార్యాలయంలో పార్టీ నగర కార్యవర్గ సమావేశం సీపీని రమణమ్మ అధ్యక్షతన శనివారం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిపిఐ బస్సు యాత్ర రాష్ట్రంలో విజయవంతంగా జరుగుతుందని అన్నారు. సిపిఐ బస్సు యాత్రలో అనేక ప్రజా సమస్యలను సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకష్ణ కు ప్రజలు వివరించారని తెలిపారు. వైసిపి పాలన వల్ల ప్రజలు విసిగిపోయారని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై వివిధ రూపాల్లో పన్నులు వేస్తూ ప్రజలను మానసిక ఇబ్బందులు పడుతున్నారని ధ్వజమెత్తారు. మోడీ సర్కార్ దేశానికి ప్రమాదకరంగా మారిందనీ ఆరోపించారు. మోడీ మరోసారి అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని సమూలంగా మార్చే ప్రమాదం లేకపోలేదన్నారు. రాష్ట్రంలో ఇసుక, మైనింగ్, మద్యం మాఫియాతో తాడేపల్లి పాలస్ డబ్బు చంచులతో మూలుగుతుందని ధ్వజమెత్తారు.ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కుంద్రపు రాంబాబు, నగర కార్యదర్శి వి కొండలరావు, సహ్యాకార్యదర్శి సప్ప రమణ, కార్యవర్గ సభ్యులు నల్ల రామారావు, వానపల్లి సూర్యనారాయణ, యడ్ల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఇకపై పిహెచ్‌సిల్లో నిరంతర వైద్య సేవలు

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

సెప్టెంబర్ ఒకటో తేదీ నుంచి అన్ని పీహెచ్ సీలలో నిరంతరం వైద్య సేవలు అందించాలని ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. 24 గంటలూ డాక్టర్లు, సిబ్బంది అందుబాటులో ఉండే విధంగా ఇప్పటికే సర్దుబాటు చేసినట్లు అధికారులు తెలిపారు. అయితే చాలా ఆస్పత్రులలో వైద్యులు, సిబ్బంది కొరత వలన నిరంతర వైద్య సేవలు అందుతాయా లేదా అన్నది ప్రశ్నార్ధకంగా మారింది.

కాకినాడ జిల్లాలో కరప, పిఠాపురం మండలం విరవ, మల్లం,యు.కొత్తపల్లి, గొల్లప్రోలు, రౌతులపూడి, జగ్గంపేట, గండేపల్లి తదితర ప్రాంతాల్లో 44 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (పీహెచ్ సీ) లు ఉన్నాయి.వీటిల్లో ఇద్దరు డాక్టర్లు, ముగ్గురు స్టాఫ్ నర్సులు, ఫార్మాసిస్ట్, ల్యాబ్ టెక్నీషియన్, ఎంఎన్ఓ, ఎఫ్ఎన్ఓ, ఎంపీ హెచ్ఓ తదితర 14 మంది ఉండాలి.ఇందులో ఒకక్ డాక్టర్ పీహెచ్ సీకు వచ్చే రోగులకు వైద్యం అందించాలి. మరొకరు 104 వాహనం ద్వారా పీహెచ్సీ పరిధిలోని వైఎస్సార్ హెల్త్ క్లినిక్ వెళ్లి ఉదయం నుంచి ఓపీ చూడటం, మధ్యాహ్నం నుంచి ఆరోగ్యశ్రీ ద్వారా ఆపరేషన్లు చేయించుకున్న రోగులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి, పాఠశాలల్లో విద్యార్థులు, అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు వైద్య సేవలందించాలి.సిబ్బంది అంతా ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు డ్యూటీలోనే ఉండాలి.

**24 గంటలూ సేవలు**

ఫ్యామిలీ డాక్టర్ విధానంలో భాగంగా ప్రభుత్వం ప్రతీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 24 గంటలు ఆసుపత్రిగా మార్పులు చేయ నుంది. ఇప్పటికే జిల్లాలో కొన్ని ముఖ్యమైన కేంద్రాల్లో నిరంతరం సేవలు అందిస్తు న్నామని ఉన్నతాధి కారులు తెలిపారు. ఇకనుంచి అన్ని చోట్ల ప్రజలకు వైద్య సేవలు అందించాలని భావిస్తు న్నారు. ముగ్గురు స్టాఫ్ నర్సులను మూడు షిఫ్టులుగా విధులు నిర్వహించేలా సరుబాటు చేయ నున్నారు. అత్యవసర కేసులు వస్తే కాల్ డ్యూటీపై డాక్టర్లు సేవలు అందిస్తారని చెబు తున్నారు.అయితే అనేక ఆసుపత్రులలో సాయంత్రం 4 గంటలు దాటితే వైద్య సేవలు గగనంగా మారుతున్నాయి. పలుచోట్ల మధ్యాహ్నం వరకే వైద్యులు అందుబాటులో ఉంటున్నారు. ఆ తర్వాత సిబ్బంది మాత్రమే విధులు నిర్వర్తిస్తున్నారు. గ్రామీణ ప్రజలకు ప్రాథమిక వైద్యం చాలా చోట్ల సక్రమంగా అందని పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో 24 గంటలూ వైద్య సేవలు అందిస్తామని ప్రభుత్వం చెబుతున్నా క్షేత్రస్థాయిలో ఏ విధంగా అమలు చేస్తారనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. పలుచోట్ల వైద్యుల పూర్తిస్థాయిలో నియామకం చేపట్టలేదు. సిబ్బంది కొరత కూడా వేధిస్తున్న మూలంగా రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మరోవైపు సెలవు రోజుల్లో వైద్యం గగనంగా మారుతుంది ఆదివారాలు ఇతర పండుగ రోజుల్లో అయితే వైద్యులు అందుబాటులో ఉండడం లేదని పలువురు రోగులు చెబుతున్నారు. ఇంకోవైపు వైయస్సార్ హెల్త్ క్లినిక్ లు కూడా ఎక్కడా అందుబాటులోకి రాలేదు.



యు.కొత్తపల్లిలోని పిహెచ్‌సి

# బాధితులను ఆదుకోవడానికి చట్టాలు ఉపయుక్తం

ప్రజాశక్తి-అమలాపురం

బాధితవర్గాలను ఆదుకోవడానికి రాజ్యాంగం ద్వారా అనేక చట్టాలుఉన్నాయని, ఆ చట్టాలపై అవగాహన తెచ్చుకోవడంతోపాటు, ఆ చట్టాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల పిలుపునిచ్చారు. నల్సా న్యూ మద్యుయల్ మెగా లీగల్ సర్వీసెస్ క్యాంపును శనివారం జిల్లా న్యాయ సేవా సాధికార సంస్థ, జిల్లా పరిపాల యంత్రాంగం సమన్వయంతో ముమ్మిడివరం ఎయిమ్స్ కాలేజీ సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా మాట్లాడుతూ సమాజంలోని బాధిత వర్గాలను ఆదుకోవడానికి పలు చట్టాలు ఉన్నాయని, వీటిని వినియోగించుకోవడంలో ఆయా వర్గాలు విఫలమవుతున్నాయని, ప్రభుత్వాలు అమలు చేస్తున్న చట్టాలపై అవగాహన పెంపొందించే విధంగా కార్యక్రమాలు జరగ ాలన్నారు. ముఖ్యంగా మహిళలపై అఘాయిత్యాల కేసులు ఎక్కువగా నమోదవుతున్నాయని వీటిని అరికట్టే విధంగా సంబంధిత శాఖలు సమన్వయంతో పని చేయవలసి ఉందన్నారు. అసంఘటిత రంగంలో పనిచేసే వారికి ఎలాంటి హక్కులు ఉండవని, వీరి గురించి ఆలోచన చేయవలసి ఉందన్నారు. అసంఘటిత రంగంలో పనిచేసే కార్మికులకు ఏమైనా సమస్యలు వస్తే ఎవరి వద్దకు వెళ్లాలి..? ఏమి చెప్పాలి..? ఎలాంటి నిర్ణయాలు తీసుకోవాలనే అంశాలపై అవగాహన ఉండదన్నారు. జిల్లాలో ఇలాంటి వర్గాల్లో కార్మిక శాఖతోపాటు న్యాయ సేవ సాధికారిక సంస్థలు అవగాహన కల్పించాలన్నారు. అసంఘటిత రంగంలో ఉన్న వారికోసం ఇశ్రం ఏర్పాటు చేయడం జరిగిం దన్నారు. అసంఘటిత రంగంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో 4 లక్షల మందిగా ఉన్నారని, వీరిలో రెండు లక్షల 50 వేల మందిని ఇప్పటికే గుర్తించడం జరిగిందని, మిగతా వారిని గుర్తించే కార్యక్రమం జరుగుతుందన్నారు. జిల్లాలో ఆలమూరు, మండపేట, కపిలేశ్వరం లాంటి ప్రాంతంలో ఇటుక బట్టి లలో బయట ప్రాంతాలను వచ్చే పని చేసే బాల కార్మికులను గుర్తించడం జరిగిందన్నారు. దీనిని అరికట్టేవిధంగా జాయింట్ యాక్షన్ టీం పని చేస్తున్నాయన్నారు. జిల్లాలో టీనేజ్ ప్రెగ్నెన్సీ, చైల్డ్ మ్యారేజెస్ సంఖ్య నమోదు అవుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ అంశాలపై కఠినంగా వ్యవహరిస్తుందన్నారు. బాల్య వివాహాల వల్ల అనర్థాలు జరుగుతున్నాయని పుట్టిన పిల్లల్లో పౌష్టికారమైన సమస్యలు తలెత్తుతున్నాయన్నారు. తూర్పు గోదావరి జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరి కె .ప్రత్యూష కుమారి మాట్లాడుతూ జిల్లా న్యాయ సేవా సాధికారిక సంస్థ చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. ఈ దిశగా ఇప్పటికే 50 క్యాంపులు నిర్వహించడం జరిగిందని 15 వేల మందిలో అవగాహన కల్పించడం జరిగిందన్నారు. మహిళల రక్షణలో కేవలం విద్య ఒకటే సరిపోదని వాటితో పాటు ఒకేషనల్ కోర్సుల ఆవశ్యత ఉందని ఆ దిశగా సంస్థ పనిచేస్తుందన్నారు. బాధిత వర్గాలు న్యాయపరంగా తమకు న్యాయం చేయాలని తగు సమాచారం అందిస్తే ఎలాంటి మారుమూల ప్రాంతానికైనా వెళ్లి న్యాయం జరిగే విధంగా న్యాయవ్యవస్థ పనిచేస్తుందని అమలాపురం సెకండ్ అడిషనల్ డిస్ట్రిక్ట్ జడ్జ్ చైర్మన్ మండల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ వి. నరేష్ వెల్లడించారు. నల్సా ఆధ్వర్యంలోని జిల్లా న్యాయ సేవ సాధికారిక సంస్థ ముఖ్యంగా మూడు అంశాలపై పనిచేస్తుందన్నారు. అసంఘటిత రంగంలో ఉన్న కార్మికుల హక్కు లను కాపాడడం, మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలను అరికట్టడంతోపాటు ఆడపిల్లల్లో గుడ్ టచ్ బాడ్ టచ్ పట్ల ఇంట్లో తల్లిదండ్రులు, స్కూల్లో ఉపాధ్యాయులు, హాస్టల్లో వార్డెన్లు అవగా హన కల్పించే విధంగా ప్రత్యేక దష్టి సారించడం జరిగిందన్నారు. అదేవిధంగా ప్రతి సోమవారం నిర్వహించే స్పందన కార్యక్రమంలో న్యాయపరంగా వచ్చే అర్జీల పరిష్కారంలో త్వరితగతిన పరిష్కరించే విధంగా ఒక న్యాయవాదిని ఏర్పాటు చేసి తమ వంతుగా జిల్లా యంత్రాంగానికి సహకారం అందిస్తామన్నారు. తొలితగా జడ్జిలు, జిల్లా కలెక్టర్ ఎమ్స్ కాలేజీ ఆవరణలో జిల్లా గ్రామీణ అభివద్ధి సంస్థ, స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ, కార్మిక శాఖ, విభిన్న ప్రతిభావంతుల శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను ప్రారంభించి అక్కడ అమలు జరుగుతున్న పథకాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్, జడ్జీలకు సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులతోపాటు ఇతర అధికారులకు మెమొండోలతో సత్కరించారు. ఈ సందర్భంగా జాతీయ గ్రామీణ అభివద్ధి సంస్థ చెందిన మహిళ గ్రూపులకు 22 కోట్ల 10లక్షల రూపాయల విలువ చేసే చెక్కును ఆయా సంఘాలకు అందించారు. అదేవిధంగా ఐసీడీఎస్ సంబంధించి గర్భిణి, బాలింతలకు పౌష్టికాహార కిట్లను అందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జ్ అమలాపురం కె.శైలజ , ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ బి..గౌరీ శంకర్రావు, ముమ్మిడివరం ప్రిన్సిపల్ జ్యూడీషియల్ మెజిస్ట్రేట్ మహమ్మద్ రహమతుల్లా, జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, డిఆర్‌డిఏ, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్లు, లేబర్ డిపార్ట్మెంట, డిజేబుల్ డిపార్ట్మెంట్, విద్యాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# యానాం వార్తలు

## 5న విద్యుత్ సమస్యల పరిష్కార వేదిక

ప్రజాశక్తి-యానాం

యానాం ప్రాంతంలోని విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదికను ఈనెల 5న నిర్వహించనున్నట్లు ఆ శాఖ ఎ.ఈ.లంక కష్ణారావు తెలిపారు. స్థానిక విద్యుత్ శాఖ కార్యాలయంలో ఆరోజు ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకూ ఆయా సమస్యలపై విద్యుత్ వినియోగదారుల నుంచి ఫిర్యాదులు స్వీకరించనున్నట్లు తెలిపారు. ప్రదానంగా విద్యుత్ అంతరాయం, లో ఓల్టేజ్, పనిచేయనిమీటర్ల మార్పు, పేరు బదిలీ, బిల్లుల సవరణ, బిల్లులు జారీ వంటి సమస్యలపై ఫిర్యాదు చేయవచ్చునని తెలిపారు. నేరుగా వచ్చి ఫిర్యాదులు ఇవ్వలేని వారు ఈమెయిలు ద్వారా పంపవచ్చునని తెలిపారు.

## ఎల్‌డిసి పరీక్షలో 13 మంది ఉత్తీర్ణత

ప్రజాశక్తి-యానాం

పుదుచ్చేరి పాలనాసంస్కరణల విభాగం నిర్వహించిన ఎల్‌డిసి పరీక్ష ఫలితాలు శుక్రవారం రాత్రి విడుదలయ్యాయి. మొత్తం 165 ఎల్‌డిసి, 65 స్టోర్ కీపర్ పోస్టుల భర్తీకి నిర్వహించిన (ర్వహించిన పరీక్షలో యానాం నుంచి రికార్డు స్థాయిలో ఎల్ డి సి 13 మంది,స్టోర్ కీపర్ కి ఏడుగురు రాత పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించారు. ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు ఎంఎల్ఎ అశోక్ శుభాకాంక్షలు తెలిపారు. కోచింగ్ అందించిన శ్రీనివాస కోచింగ్ సెంటర్ యాజమాన్యాన్ని అభినందించారు.


వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మల్లాడి

## వైఎస్సార్‌కు పలువురి ఘన నివాళి

ప్రజాశక్తి-యానాం

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా శనివారం యానాం – ద్రాక్షారామ రోడ్లో గల ఆయన విగ్రహా నికి ప్రాంతీయ పరిపాలనాధికారి మునుస్వామి, పుదుచ్చేరి ప్రభుత్వం ఢిల్లీ ప్రత్యేక ప్రతిఃధి మల్లాడి కృష్ణారావు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. స్థానిక నాయకులు, అధికారులు పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు.

# క్యాన్సర్ వ్యాధి నివారణ సాధ్యమే

### డిఎంహెచ్ఓ డాక్టర్ వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం

క్యాన్సర్‌ను ముందుగా గుర్తించడం ద్వారా ఆ వ్యాధిని నివారించవచ్చునని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కె.వెంకటేశ్వరరావు అన్నారు. స్థానిక జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో క్యాన్సర్ ముందస్తు లక్షణాలు వాటి నివారణలో భాగంగా ప్రైవేటు హాస్పిటల్స్ సహకారంతో జిల్లాలో ఉన్న గ్రామాల్లో మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్‌ను ఏర్పాటు అంశంపై శనివారం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్యాన్సర్ లక్షణాలను ముందుగా గుర్తించడానికి ప్రైవేటు హాస్పిటల్స్ సహకారంతో జిల్లాలో ఉన్న గ్రామాల్లో మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. క్యాన్సర్‌ను ముందుగా గుర్తించినట్లయితే క్యాన్సర్‌ను అరికట్టే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని మనుషుల్లో తరచుగా వచ్చేటువంటి కొన్ని లక్షణాలను ముందుగా గుర్తింకి, స్క్రీనింగ్ చేయించుకోవడం ద్వారా ముందస్తుగానే క్యాన్సరు గుర్తించవచ్చన్నారు. దీర్ఘకాలంగా మలబద్ధకం, డయేరియా, మూత్ర విసర్జనలో నొప్పి, ముత్రంలో రక్తం, తరచుగా మూత్రానికి వెళ్లాల్సి రావడం, శరీరంపై పుండ్లు ఏర్పడి చాలా కాలంపాటు మానకపోతే , నోట్లో చాలా కాలంపాటు పుండ్లు ఉండి, దగ్గినప్పుడు తెమడలో రక్తం పడటం, మలంతోపాటు రక్తం రావడం లేదా మలం నలుపు రంగులో కనిపించడం, రొమ్ములపై నొప్పిలేని గడ్డలు, రొమ్ములు లేదా చనుమొనల్లో నొప్పి... చనుమొనల నుంచి స్రావాలు కారడం వంటివి ఉంటాయన్నారు.